بسم الله الرحمن الرحيم　　نحمدہ ونصلی علی رسولہ الکریم　　وعلی عبدہ المسیح الموعود

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih vth 07.10.2016 (Telugu)**

**ధార్మిక విద్య పెరుగుటకు, అవగాహన విశాలమగుటకు ఈ సభకు రాగలరు. విజ్ఞానము ప్రగతి చెందుటకు పాల్గొనగలరు.**

**ఆధ్యాత్మికతలో అభివృద్ధి కాని యెడల సభలో పాల్గొనుట వ్యర్థమగును.**

**సభ మూడు రోజులను ప్రత్యేకంగా దుఆలో గడపగలరు. సభ కార్యక్రమాలను హాజరై పూర్తిగా వినగలరు.**

*హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 07.10.2016 తేదీన మస్జిద్ కెనడాలో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ప్రసంగించిరి.

అల్లాహ్ తఆలా కృపానుసారము నేటి నుండి జల్స సాలానా కెనడా ప్రారంభమగుచున్నది. అల్లాహ్ తఆలా కృపానుసారము ప్రపంచములోని జమాఅతులు తమ తమ జల్స సాలానా నిర్వహించును. ఎందుకు ? ఎందుకనగా అల్లాహ్ తలాతో అనుమతి పొంది హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం దీనిని జారీ చేసిరి. సంవత్సరంలో మూడు రోజులు ఖాదియాన్‌లో ప్రోగు కావాలని సూచించిరి. ఏదో జాతర చేయాలని, అల్లరి చేయాలని, ఆట పాటలు చేసుకోవాలని, ప్రాపంచిక అవరాసలను పొందాలని ప్రోగు కాకూడదు. ధార్మిక విద్య పెరుగుటకు, అవగాహన విశాలమగుటకు ఈ సభకు రాగలరు. విజ్ఞానము ప్రగతి చెందుటకు పాల్గొనగలరు. విజ్ఞానము ఏమిటి ? ఒక విషయము తెలియుట, దానిని నిశితంగా తెలుసుకొనుట విజ్ఞానమనబడును. ఏ విజ్ఞానములో వారు అభివృద్ధి పరచాలని భావించిరి ? సాధారణ స్థాయిలో ఈ విషయమును తెలుసుకోవాలని మేము కలిమా لا الہ الا اللہ محمد رسول اللہ చదవాలని వారు భావించేవారు కాదు. ఇస్లాం స్వీకరించిన తరువాత విశ్వాసములో ప్రగతి చెందవలెను. మనము హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను అల్లాహ్ తఆలా ప్రవక్తగా నమ్మినాము. సర్వోన్నత ప్రవక్తగా విశ్వసించినాము. కనుక వారి ఆదేశములు, వారి పద్ధతిని తెలుసుకొనుటకు, దానిని ఆచరించుటకు మార్గములను అన్వేషించవలెను.

మరల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి. ఆధ్యాత్మికతలో ప్రగతి చెందుటయే సభ ఉద్దేశము. విజ్ఞానము లభించిన తరువాత విద్యా ఆనందము పొందుట వరకే ఈ విజ్ఞానము పరిమితం కాకూడదు. దీనిని ఆధ్యాత్మికత, ఆచరణలో ప్రగతి చెందుటకు ఉపయోగించవలెను. ఆధ్యాత్మికతలో అభివృద్ధి చెందనిచో సభలో పాల్గొనుట వ్యర్థమగును. సభ మరో ప్రయోజనము ఏమనగా ఇందుకు వచ్చిన ప్రతి ఒక్కరు ఇందుకు ప్రయత్నించవలెను. పరస్పరము పరిచయం పెరగవలెను. ప్రాపంచికుల వలె తాత్కాలిక సంబంధము యుండకూడదు. ప్రతి అహ్మదీ ఇతర అహ్మదీతో సోదరభావములో ప్రగతి చెందవలెను. ఈ సంబంధము ఎంత దృఢముగా, గట్టిగా యుండవలెననగా మరే విషయము ఈ బంధమును విడదీయకూడదు, తెంపకూడదు. మరల వారిట్లనిరి. దైవభక్తిలో అభివృద్ధి చెందుము. ఇది సభ ఉద్దేశములలో ముఖ్యమైనది. ఇది లేనిదే ఒక విశ్వాసి నిజమైన విశ్వాసి అనబడలేడు. పొందిన విద్య, పొందిన ఆధ్యాత్మిక ప్రామాణికము, అల్లాహ్ తఆలా అతని ప్రవక్తతో ఏర్పరచుకున్న ప్రేమపూర్వక సంబంధము, పరస్పర సంబంధములలో కలిగించుకున్న అందమును శాశ్వతముగా మార్చుటయే దైవ భక్తి. దానిని కొనసాగించుచు, ఆచరణలో వాటిని తమ జీవిత భాగములుగా చేసుకొనుము.

ఈ విషయముల కొరకే వారు అలైహిస్సలాం ఈ సభను ప్రారంభించిరి. ఈ ఉద్దేశము కొరకు ప్రతి సంవత్సరం సభ్యులు ఖాదియాన్ రావలెనని అనిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం స్వయముగా పాల్గొని

ఉపదేశములు చేసి, జమాఅత్ సభ్యులను సంస్కరించి, వారి ఆధ్యాత్మిక దాహమును తీర్చే సభలు ఎంత శుభప్రదముగా జరిగేవో ఊహించుకొనుము.

జల్సా కొరకు అహ్మదీయుల ఒక పెద్ద సంఖ్య ఖాదియాన్ పోవుట అసాధ్యమే. వర్తమాన ఖలీఫా యున్న చోట కూడ అహ్మదీయుల పెద్ద సంఖ్య చేరుట కష్టమే. ప్రపంచములో ఏ విధముగా జమాఅతులు వ్యాపించుచున్నవో, అభివృద్ధి చెందుచున్నవో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం హయాంలో జరిగినటువంటి ఈ విధమైన సభలు ప్రతి దేశములో నిర్వహించుట అనివార్యమయ్యెను. సంవత్సరములో కనీసం ఒక్క సారి తమ స్థితులను మార్చుకొనుటకు సంస్కరణ ఉద్దేశముతో సమావేశము కావాలని వారు అలైహిస్సలాం సూచించిరి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం సూచించిన ఉద్దేశమును పూర్తి చేయుటకే మీరు కూడ నేడిక్కడ సమావేశమైనారు. ఈ ఉద్దేశము కొరకు ప్రతి సంవత్సరం మీరిక్కడ ప్రోగవుతారు. జమాఅత్ ఏర్పడి 50 సంవత్సరములు పూర్తి అయిన కారణముచే ప్రత్యేకంగా మీరిక్కడ సమావేశమైనారు. ఇక్కడ నివాసముండే అహ్మదీయులు ఈ సంవత్సరమునకు చాలా ప్రధాన్యతనిచ్చుచున్నారు. అహ్మదీ అయిన తరువాత హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంతో చేసిన బైఅత్ ప్రతిజ్ఞను పూర్తి చేయుటకు కెనడాలో నివసించుచున్న ప్రతి అహ్మదీ కృషి చేసినప్పుడే దీనికి ప్రాధాన్యత లభించును. లేనిచో 50 సంవత్సరములు అయినను ఇంత కంటే ఎక్కువ సంవత్సరములు అయినను ప్రయోజనమేమిటి ? మనము అల్లాహ్ తఆలా పట్ల నిజమైన కృతజ్ఞతలు తెలుపు దాసులగుచు అతని ఆదేశములను పాటించువారము కావలెను. బైఅత్ సమయమున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంతో చేసిన ప్రతిజ్ఞను మనము పూర్తి చేయవలెను. పవిత్ర ఖుర్ఆన్ ఆదేశమును అన్ని విధాలా పాటించుతానను విషయము వీటిలో ఒకటి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఏ విధముగా మనకు సూచనలిచ్చినారో దానిని పాటించి ధార్మిక ఆదేశములు, అల్లాహ్ తఆలా శాసనముపై మరింత గ్రహించి తమ ఆలోచనలను మరింత కాంతి వంతము, తమ విశ్వాసములను దృఢపరచుకోవచ్చును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. కేవలం బైఅత్‌పైన మాత్రమే ఆధారపడకూడదని, దాని వాస్తవము వరకు చేరుకోనంత వరకు మోక్షము లభించదని నేను అనేక సార్లు జమాఅత్‌కు సూచించినాను. పొట్టుపై ఆధారపడే వ్యక్తి లోపలి ఫలమును పొందలేడు. భక్తుడు స్వయముగా ఆచరించనిచో గురువు సత్కార్యము అతనికి ఎలాంటి లాభదాయకము కాదు. వైద్యుడు ఔషధము ఇచ్చిన తరువాత దానిని దూట్లలో పెట్టినచో అది అతనికి ఎలాంటి లాభము కలిగించలేదు. ఎందుకనగా దానిపై వ్రాసిన దానిని ఆచరించినప్పుడే లాభము కలుగును. ఇట్లనిరి. కష్తీ నూహ్‌ను పదే పదే పఠించండి. దాని ప్రకారము తమను తాము మార్చుకొనుము. మరల ఇట్లనిరి. قَدْ اَفْلَحَ مَنْ زَكّٰهَا నిష్టాపరతను ఉత్తమ స్థాయికి చేర్చినవాడే సఫలీకృతుడగును. వేలాది దొంగలు, వ్యభిచారులు, మద్యపానిసలు, దుష్టులు ఆం‌హజ్రత్ సమాజమని ప్రకటింతురు. కాని వారు యదార్థముగా అలాగే యున్నారా? లేనే లేరు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధనలను ఆచరించిన వారు మాత్రమే వారి సమాజము.

మరొక సందర్భమున బైఅత్ ప్రామాణికమును మరింత విస్తరించుచు ఇట్లనిరి. బైఅత్, విశ్వాసమును ప్రకటించు వ్యక్తి నేను పొట్టునా లేదా ఫలములోని గుజ్జునా అని ఆత్మ పరిశీలన చేసుకోవలెను. అల్లాహ్ తఆలా దృష్టిలో ఫలములోని గుజ్జుకు తప్ప పొట్టుకు ఎలాంటి విలువ లేదని గుర్తుంచుకొనుము. ఎప్పుడు మరణము వచ్చునో తెలియదు. కాని అది తప్పక వచ్చునని మంచిగా గుర్తుంచుకొనుము. ప్రకటనలకే పరిమితమై వాటిపై మాత్రమే అనందపడకుము. మానవుడు తనపై అనేక మృత్యువులను పడవేసుకోనిదే అది లాభదాయకము కానే కాదు. అనేక మార్పులు, విప్లవముల నుండి దాటనిదే మానవత్వ ఉద్దేశమును పొందలేడు. ఈ మరణములు ఏమిటి ? ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యతనిచ్చుటయే.

ఇప్పటి ప్రపంచపు స్థితిని చూడగలరు. నా మరణము, జీవితము సర్వము అల్లాహ్ తఆలా కొరకేనని నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం నిరూపించిరి. వాస్తవమును ఆశించుము. కేవలం నామములపై ఆనందపడకుము. మహా గొప్ప ప్రవక్త సమాజములో పరిగణించబడి అవిశ్వాసుల వలె జీవితమును గడపడం ఎంత సిగ్గుమాలిన

విషయము. మీరు తమ జీవితములో ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదర్శమును చూపుచు అదే పరిస్థితిని కలిగించుకొనుము.

ఒక సారి కొందరు వారి అలైహిస్సలాం సేవలో హాజరై బైఅత్ చేసిరి. బైఅత్ తరువాత హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారికి కొన్ని ఉపదేశములు చేసిరి. బైఅత్ చేసి ఆ సంస్థ సత్యమైనది, ఇంత నమ్మినచో శుభము కలుగునని మాత్రమే నమ్మకూడదు. సత్కార్యులగుము, నిష్టాపరులగుము, పవిత్ర ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ విశ్వాసముతో సత్కర్మను కూడ ప్రస్తావించెను. ఏమాత్రం పీడనము లేనిదే సత్కర్మ అనబడును. దౌర్జన్యము, విచిత్రము, దర్శనము, అహంకారము, మానవ హక్కులను హరించు ఆలోచన కూడ రాకూడదు. పరలోకములో సత్కర్మ వలన మోక్షము పొందినట్లే ఇహలోకములో కూడ పొందును. సత్కర్మలు చేయు వ్యక్తి కుటంబములో ఒక్కడు యున్నా మొత్తం కుటుంబము రక్షించబడును. కొందరికి పాపము తెలియును. అలవాటు పడినందున మరికొందరికి పాపము తెలియదు కూడ. అందుకే అల్లాహ్ తఆలా ఇస్తిగ్ఫార్‌ను ఆదేశించెను. కనుక ఇస్తిగ్ఫార్ చాలా అధికముగా చేయవలెను.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఈ రోజులలో మీరు దుఆలు చేయుచున్నారు. జల్స వాతావరణమే దుఆలకు అనుకూలమైనది. దురూద్ చదువుచున్నట్లే ఇస్తిగ్ఫార్ కూడ అధికముగా చేయవలెను. మానవుడు ప్రతి పాపము కొరకు అది బాహ్యమైనను, అంతరంగమైనను, అది తెలిసినను తెలియకపోయినను చేతులు, కాళ్లు, నాలకు, ముక్కు, కన్ను అనగా అన్ని రకాల పాపముల నుండి దూరముండుము. హుజూర్ అలైహిస్సలాం ఇట్లనిరి. ఈ రోజులలో ఆదమ్ అలైహిస్సలాం దుఆ చదవవలెను. قَالَا رَبَّنَا ظَلَمْنَا أَنْفُسَنَا وَإِنْ لَّمْ تَغْفِرْ لَنَا وَتَرْحَمْنَا لَنَكُوْنَنَّ مِنَ الْخٰسِرِيْنَ (అల్ ఆరాఫ్:24) అనగా ఓ మా ప్రభువు! మేమే ప్రాణములకు అన్యాయము చేసితిమి. నీవు మమ్ములను క్షమించినచో, మమ్ము అనుగ్రహించినచో నిశ్చయముగా మేము నష్టపడిన వారిలో అయిపోవుదుము. నాకు ఈ క్రింది దుఆ దైవవాణి ద్వారా అందినది. رب كل شيئ خادمك رب فاحفظني وانصرني وارحمني ఈ దుఆను చాలా చదవవలెను.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఒక సారి ఒక సమావేశములో మౌల్వీ అబ్దుల్ కరీం గారు ఇట్లు వేడుకొనిరి. హుజూర్! పరస్పరం ఐక్యత, ఏకత్వము గురించి కొంచెం ఉపదేశించగలరు. అందుకు వారు కొన్ని ఉపదేశములు చేసిరి. వాటిలోని కొన్ని విషయాలను నేను తెలుపుచున్నాను. నేను రెండే విషయములను తీసుకొని వచ్చినాను. ఒకటి దైవ ఏకత్వమును అవలంభించుము. రెండవది పరస్పరం ఆప్యాయత, ప్రేమానురాగమును వ్యక్తపరచుము. ఇతరులకు మహిమ వలె కనిపించు ప్రవర్తనలు చూపగలరు. ఈ నిదర్శమనే అనచరులలో కలిగెను. كُنْتُمْ أَعْدَاءً فَأَلَّفَ بَيْنَ قُلُوْبِكُمْ ఆప్యాయత ఒక మహిమ అని గుర్తుంచుకొనుము. తనకు కోరునదే తన సోదరుని కొరకు కోరే విధముగా మీలో ప్రతి ఒక్కరు కానంత వరకు నా జమాఅత్‌లో పరిగణించబడరు. ద్వేషము దూరమగుట మహ్దీ లక్షణములలో ఒకటి. ఆ లక్షణము పూర్తౌ కాదా? నా ఉనికి ద్వారా ఒక సత్యమైన జమాఅత్ ఏర్పడును. ఇన్ షాఅల్లాహ్. పరస్పరం ద్వేషమునకు కారణమేమిటి ? లోభితనము, అహంకారము, గర్వమే. తమ మరోభావాలను అదుపు చేసుకోలేని వ్యక్తి ప్రేమ, సోదరభావముతో యుండలేరు. అటువంటి వారు కొద్ది రోజుల అతిథుల మాత్రమేనని గుర్తుంచుకోగలరు. ఎవరో ఒకరి వలన నేను నాపై నింద మోపించదలచుకోలేదు. నా జమాఅత్‌లో చేరి నా అభీష్టము మేరకు నడవని వ్యక్తి ఎండిపోయిన కొమ్మతో సమానము. దానిని తోట మాలి కొట్టి వేయక మరేమి చేయును. ఎండిపోయిన కొమ్మ ఇతర పచ్చ కొమ్మలతో యుండి నీరు త్రాగును కాని పచ్చగా మారదు. అది మంచి కొమ్మను కూడ వృధా చేయును. తనను తాను చికిత్స చేయించుకోని వ్యక్తి నాతో యుండలేడు.

కనుక పరస్పరం కోపములను పెంచుకొనువారికి భయపడాల్సిన సమయమిది. ఈ కాములో మన సంస్కరణ కొరకు వచ్చిన వ్యక్తిని మనము విశ్వసించినప్పుడు ఇందుకు మనము ప్రయత్నము కూడ చేయవలసిన అవసరమున్నది. అతని మాటలను నమ్మవలసిన అవసరమున్నది. వాటని పాటించవలసిన అవసరమున్నది. ఇన్సాన్ (మానవుడు) అను పదన్ని ఉన్సాన్ నుండి తీసుకున్నారు. అనగా అతనిలో రుండు నిజమైన సేవలు, సంబంధములు యున్నట్లు. అనగా ఒకటి అల్లాహ్ తఆలాతో మరొకటి మానవజాతితో ప్రేమానురాగము, ఆప్యాయత. ఈ రెండు ప్రేమలు

అతనిలో ఏర్పడినప్పుడు అతడు ఇన్సాన్ (మానవుడు) అనబడును.

అల్లాహ్ తఆలా ప్రాపంచిక పనుల నుండి నివారించలేదు, సోమరితనముతో కూర్చోకుండా పనులు చేయాలని ఆదేశించును. కాని అసలు ఉద్దేశము ప్రపంచము కాకూండా అల్లాహ్ తఆలా ఇష్టముండవలెను. ప్రాపంచిక శుభములను పొందుటకు కృషి చేయడంతో పాటు పరలోక శుభములను కూడ పొందుటకు శతవిధాలా కృషి చేయవలెను. ఈ అంశమును ప్రస్తావించుచు వారొక సందర్భమున ఇట్లనిరి. అల్లాహ్ తఆలా ఒక దుఆను ఇట్లు బోధించెను. رَبَّنَا آتِنَا فِي الدُّنْيَا حَسَنَةً وَّفِي الْآخِرَةِ حَسَنَةً وَّقِنَا عَذَابَ النَّار ఇందులో కూడ ప్రపంచమును ముందుగా ప్రస్తావించెను. పరలోకములో శుభములకు కారణమగు ప్రపంచ శుభమును ముందుగా ప్రస్తావించెను. విశ్వాసి ప్రపంచమును ఆశించినప్పుడు పరలోక శుభములను దృష్టియందుంచుకోవాలని ఈ బోధనతో స్పష్టమగుచున్నది.

మా బోధనను ఆకార్యాచరణగా చేసుకొని తన ధైర్యము, ప్రయత్నము మేరకు పాటించువారే మా జమాఅత్‌లో చేరుతారు. బోధించబడిన బోధన ప్రకారము తమ కర్మలను చేయుటకు ప్రయత్నించుము. కర్మలు రెక్కల వంటివి. కర్మలు లేనిదే మానవుడు ఆధ్యాత్మికంగా ఎగరలేడు.

హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. నిష్టాపరత మైదానము ఖాళీగా యున్నది. ఖడ్గము లేపడం కాక నిష్టాపరతను అవలంభించాలనే ఉద్దేశముతోనే మమ్ములను నియమించబడెను. మీరు నిష్టాపరతను అవలంభించినచో ప్రపంచము మొత్తము మీ వెంట యుండును. కనుక నిష్టాపరతను అవలంభించుకొనుము. మద్యపానము చేసేవారి ధర్మ సంకేతములో ఒకటి. మద్యము ఒక పెద్ద భాగము. నిష్టాపరతతో వారికి ఎలాంటి సంబంధము యుండదు. వారు సత్కార్యముతో యుద్ధము చేయుచున్నారు. మన జమాఅత్ వారు దుష్టత్వములతో యుద్ధము చేయువారుగాక! నిష్టాపరత, పవిత్ర మైదానములో అభివృద్ధి చేయవలెను. ఇదే పెద్ద సఫలము. దీనిని మించి మరొక వస్తువు లేదు. ఇప్పుడు ప్రపదచములోని ధర్మములన్నిటిని గమనించుము. అసలు ఉద్దేశమైన నిష్టాపరత లేనే లేదు. ప్రాపంచిక ఆడంబరములను దేవునిగా చేసుకున్నారు. నిజమైన దేవుడు దాగి యున్నాడు. నిజమైన దేవున్ని అవమానపరచుచున్నారు. తనను నమ్మవలెనని, ప్రపంచము అతన్ని గుర్తించాలని ఇప్పుడు దేవుడు కోరినాడు. ప్రపంచమును దేవునిగా భావిచేవారు నమ్మకస్తులు కాలేరు. ఇట్లనిరి. ఘోరమైన శిక్ష రానున్నది. ఎంతో హెచ్చరించినారు. దుష్టుని, సత్యునిలో అది వ్యత్యాసమును తెలుపును.

ప్రపంచ అంతము ఎలా యుండునని ఆందోళన కలిగించే విధముగా నేడు ప్రపంచము స్థితి గలదు. గత కొద్ది రోజుల క్రితం ఒక వ్యక్తి ఇట్లనిరి. చాలా వేగంగా ప్రపంచము వినాశనము వైపు వెళ్లుచున్నది. దీనికి సమాధానము హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తన ఒక పంక్తిలో కూడ ఇచ్చినారు.

آگ ہے پر آگ سے وہ سب بچائے جائیں گے　　　جو کہ رکھتے ہیں خدائے ذوالعجائب سے پیار

అనగా అగ్నియే. కాని మహిమలు గల దేవున్ని ప్రేమించే వారందరు అగ్నితో అందరు రక్షించబడుదురు.

★ ★ ★

BOOK POST (PRINTED MATTER)

To,

..........................................................................

..........................................................................

..........................................................................